క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి భరోసా



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఠాకూర్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని మద్దిర్యాల గ్రామానికి చెందిన మాటేటి శంకర్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ పరామర్శించారు. తండ్రిని కోల్పోయిన 6, 9 ఏళ్ల వయసున్న చిన్నారుల చదువుల విషయంతోపాటు శంకర్ భార్యకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న సంధ్యారాణి

జ్యోతినగర్: బీజేపీ సభ్యత్వ నమోదు దిగ్విజయంగా కొనసాగుతోందని రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్యాతం వెంకటరమణ, రామన్న, బాలు, సుమంత్ పటేల్, శ్రావణ్, సంతోష్, వెంకటేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిష్ట వేతనం పరిమితి రూ.35వేలకు పెంచాలి



వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్: ఈఎస్ఐ సౌకర్యం పొందేందుకు గరిష్ట వేతనం పరిమితి రూ.35వేలకు పెంచాలని సీఐటీయూ అనుబంధ తెలంగాణ పెట్రోలియం, గ్యాస్ క్యాజువల్, కాంట్రాక్ట్ వర్కర్స్, డ్రైవర్స్ అండ్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ కార్పొరేషన్ రామగుండం కార్యాలయంలో సోమవారం బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఎస్.భిక్షపతి, ఎం.రామాచారి, సంపత్, మోహన్ పాల్గొన్నారు.

రుడా ఏర్పాటుపై స్వీట్లు పంపిణీ



స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జ్యోతినగర్: రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఉత్తర్వులు జారీ చేయగా.. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ ఏరియాలో కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు.

క్రీడాకారులకు టీషర్టులు అందజేత



టీషర్టులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గోదావరిఖనిటౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆధ్వర్యంలో గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మూడు రోజులపాటు జరిగే వాలీబాల్ పోటీల్లో పాల్గొనే పాఠశాల విద్యార్థులకు సోమవారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షుడు నార్ల ప్రసాద్ టీషర్టులు, క్యాపులు అందజేశారు. మామిడిపల్లి శ్రీధర్, కోదాటి ప్రవీణ్, జయప్రకాశ్ చౌదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ



ప్లేట్లు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

పాలకుర్తి: జయ్యారం గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పాఠశాల పూర్వ విద్యార్థులు మధ్యాహ్న భోజన ప్లేట్లు అందజేశారు. ఇటీవల పూర్వ విద్యార్థులు(2003–04) పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలకు తమవంతుగా సహాయం చేయాలనే సదుద్దేశంతో 150 మంది విద్యార్థులకు ప్లేట్లు వితరణ చేశారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

ధర్మారం: స్టూడెంట్ ఫర్ సేవ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం డిగ్రీ విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా కన్వీనర్ ఓమేశ్ మాట్లాడారు. జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ, కరీంనగర్, అజయ్, బండి రాజశేఖర్, ఆకుల వంశీ, మనోజ్, జస్వంత్, ఆకాశ్ పాల్గొన్నారు.



ఠాణాలో రక్తదానం

పెద్దపల్లిరూరల్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 519 మంది రక్తాన్ని దానం చేశారు. శిబిరాన్ని సీపీ శ్రీనివాస్, డీసీపీ చేతన సందర్శించి రక్తదాతలను అభినందించారు. పత్రాలను అందజేశారు. ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ, ఎస్సై తదితరులున్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రామగిరి: సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అధ్యక్షతన సెంటనరీకాలనీ జీఎం కార్యాలయం సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో రూ.3.26కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్‌కు మంత్రి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు కోట రవీందర్‌రెడ్డి, సందెల కుమార్, మర్రి ఓదెలు, అధికారులు రాజేంద్రప్రసాద్, ఐలయ్య, రాజారెడ్డి, గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభం

ఆర్జీ–3 జీఎం కార్యాలయ ఆవరణలో మహిళల సంక్షేమం కోసం నిర్మించిన శిశు సంరక్షణ కేంద్రం(క్రెచ్)ను మంత్రి ప్రారంభించారు. బెల్లం జ్యోతి, రమ్య, సౌమ్య, సౌజన్య, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

రామగిరి ఖిలా చిత్రపటం బహూకరణ

రామగిరి ఖిలా అభివృద్ధికి ప్రభుత్వం రూ.5కోట్ల నిధులు మంజూరు చేయగా.. బేగంపేట గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రామగిరి ఖిలా చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. కొరుకొప్పుల తులసీరాంగౌడ్, సందెల కుమార్, మాదాసు శ్రీనివాస్, నాంపెల్లి కుమార్, మోహన్, శ్రీరాముల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలను వేధిస్తే ఊరుకునేది లేదు

రామగుండం: తప్ప, తాలు పేరిట ధాన్యం తూకంలో కోతలు పెట్టొద్దని, ఏదోరకంగా రైతులను వేధించినట్లు తన దృష్టికొస్తే ఊరుకునేది లేదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ స్పష్టం చేశారు. సోమవారం అంతర్గాం మండల పరిధిలోని మద్దిర్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. సహకార సంఘం ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలకుర్తి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను తాలు, తప్ప పేరుతో కటింగ్‌లు విధిస్తూ వేధిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. సోమవారం కుక్కలగూడూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతకు



పాలకుర్తి: కుక్కలగూడుర్‌లో గౌడన్నలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ముందు గ్రామ శివారులో గౌడన్నలను కలిసి వారితో కాసేపు ముచ్చటించారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో శశికళ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, నాయకులు పొన్నం సత్తయ్య, గాలిపెల్లి తిరుపతి, శ్రీపతి శంకరయ్య, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల గుర్తింపు గ్రామసభ

జూలపల్లి: వడ్కాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో 2025–26 సంవత్సరంలో అమలు చేయనున్న పనులను గుర్తించేందుకు సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈజీఎస్ ఏపీవో సదానందం మాట్లాడుతూ.. కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు అవసరమైన పనులను సూచించాలని కోరారు. కార్యదర్శి అజ్మీర విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ శోభ, ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

ధర్మారం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఈనెల 18 నుంచి 27 వరకు ఉపాధి హామీ పథకం పనులపై తనిఖీలు నిర్వహించారు. తనిఖీల నివేదికలను ప్రజావేదికలో సిబ్బంది వివరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సహాయ ప్రాజెక్టు సంచాలకులు సత్యనారాయణ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, డీపీవో కొమురయ్య, గణేశ్, శరత్‌కుమార్, రమేశ్, హరికృష్ణ, ప్రదీప్‌కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం కనుమరుగు

జ్యోతినగర్: కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ప్రజాస్వామ్యం కనుమరుగైందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ నుంచి ఎన్టీపీసీ ప్రాజెక్టు మెయిన్ గేట్ వరకు భూనిర్వాసిత ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చేపట్టిన నిరసన, వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శాంతియుతంగా నిరసన చేస్తే అరెస్టులు చేయడం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రాంతంలో నిరసన, వంటావార్పు కార్యక్రమాలకు అనుమతి లేదని రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై వెంకట్, శ్రీనివాస్, సంధ్య ఆధ్వర్యంలోని పోలీసులు మాజీ ఎమ్మెల్యే చందర్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణిని అదుపులోకి తీసుకొని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 20 మంది బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.



జ్యోతినగర్: మాజీ ఎమ్మెల్యే చందర్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

వ్యాపారులకు అన్యాయం జరిగితే ఊరుకోం

గోదావరిఖని: పట్టణ సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారస్తులకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని, జీఎం కార్యాలయాన్ని ముట్టడించేందుకు వెనకాడబోమని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, అచ్చే వేణు, మారుతి, చల్లగురుగుల మొగిళి, చెలకలపల్లి శ్రీనివాస్, ఆడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య సౌకర్యం కల్పించాలి

జ్యోతినగర్: పరిశ్రమల్లో అసంఘటిత రంగంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పూర్తిస్థాయి వైద్య సదుపాయం కల్పించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీ ఏఆర్ఆర్ గార్డెన్స్‌లో సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా 2వ మహాసభల్లో నాంసాని శంకర్ అధ్యక్షతన జరిగిన రెండో రోజు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.ముత్యంరావు, మహేశ్వరి, కుమారస్వామితో కలిసి పలు తీర్మానాలు చేశారు. కె.రాజ్‌కుమార్, రాఘవరెడ్డి, సంపత్, పుష్ప, నాగమణి పాల్గొన్నారు. కమిటీ కార్యదర్శిగా ఎం.రామాచారి, సభ్యులుగా నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, భిక్షపతి, నాగలక్ష్మి, మల్లేశ్, తుంగ పిండి మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జోకిన తర్వాత ట్రక్ షీట్ తీసుకోవాలి

సుల్తానాబాద్: వరి ధాన్యం జోకిన వెంటనే రైతులు ట్రక్ షీట్ తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సూచించారు. పట్టణంలోని పూసాల, శాస్త్రినగర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల స్వరూప ప్రకాశ్‌రావు, బిరుదు కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, కార్యదర్శి బూరుగు సంతోష్‌కుమార్, సాయిరి మహేందర్, జానీ, కల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. సోమవారం గుండ్లపల్లె, పిట్టలఎల్లయ్యపల్లె, కనగర్తి, మడక, జీలకుంట, శానగొండ, బీమరిపల్లె గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పొత్కపల్లి విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సీఈవో గోళి అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ పిట్టల కొంరయ్య, మాజీ సర్పంచులు పుప్పాల శంకర్, బొంగోని రాజయ్యగౌడ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కాట్నపల్లి, కొమండ్లపల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్, ఐకేపీ ఆధ్వర్యంలో కాట్నపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో సంతోష్, నాయకులు పన్నాల రాములు, సతీశ్, ఆనందరావు, శేఖర్‌గౌడ్, గణేశ్ తదితరులున్నారు.



శాస్త్రినగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు: ధూళికట్ట సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధూళికట్ట, ముప్పిరితోట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే విజయరమణారావు చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, సీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

మోటార్లు చోరీ

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ఎస్టీపీ ప్లాంట్ వద్ద గల 4 మోటార్లు చోరీ చేశారని గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. సుందిళ్ల గ్రామ సమీపంలో ఉన్న ఎస్టీపీ ప్లాంట్‌లో ఈనెల 26న రాత్రి రత్న మహేశ్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించాడు. మరుసటి రోజు 27న తెల్లవారుజామున కరెంట్ పోవడంతో విషయాన్ని జీడీకే–2 ఇంక్‌లైన్ ఫామ్‌హౌస్ కంట్రోల్ రూం వద్ద గల ఆపరేటర్‌కు తెలిపేందుకు వచ్చాడు. తిరిగి వెళ్లి చూసేసరికి ఎస్టీపీ ప్లాంట్‌లో ఉన్న 4 మోటార్లు, రెండు 3హెచ్‌పీ, రెండు 2హెచ్‌పీ మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వాటి విలువ దాదాపు రూ.60వేల వరకుంటుంది. సోమవారం మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్ దగ్ధం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని కమాన్ ప్రాంతంలో గల హోటల్‌ను సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. ఈ ఘటనలో ఫర్నీచర్ కాలిపోయిందని హోటల్ యజమాని రియాజ్ అహ్మద్ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. విచారణ జరుపుతున్నామని ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు.

మద్యానికి బానిసై బలవన్మరణం

పెద్దపల్లిరూరల్: ధర్మబాధ గ్రామానికి చెందిన హుస్సేన్(40) అనే వ్యక్తి మద్యానికి బానిసై ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. మృతుడి భార్య సల్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలున్నారు.

రాయపేటలో క్షుద్రపూజలు

కాల్వశ్రీరాంపూర్: లక్ష్మీపురం గ్రామ పంచాయతీ రాయపేట గ్రామంలోని బోళ్లగుట్ట సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేశాయి. తెల్లటి పిండితో ముగ్గులు వేసి పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, బూడిద గుమ్మడికాయ, ఎర్ర, పచ్చ జాకెట్ పీసులు పరిచి వివిధ రకాల మూలికలతో ధూపం వేశారు. కోడిగుడ్లు, కోడిని కోసి క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లను గ్రామస్తులు గుర్తించారు.

ప్రభుత్వాసుపత్రిలో వసతులు కల్పించాలి

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాసుపత్రిలో కనీస వసతులను మెరుగుపర్చాలని బీజేపీ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, నాయకులు శివంగారి సతీశ్, జంగ చక్రధర్‌రెడ్డి కోరారు. సోమవారం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీని కలిసి వినతిపత్రం అందించారు.

పెద్దపల్లిలోనే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పుడా ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. రుడాను రద్దు పరిచి పుడాను పునరుద్ధరించాలన్నారు. క్రాంతి, ఫహీం, దిలీప్ తదితరులున్నారు.

బీసీ గర్జన విజయవంతం చేయండి

సుల్తానాబాద్: నవంబర్ 3న నిర్వహించే చలో మిర్యాలగూడ బీసీ గర్జనను జయప్రదం చేయాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరే మహేందర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. అర్జున్, దశరథంపటేల్, మేడవరపు రాజేశ్‌పటేల్, దాది అభిషేక్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

రామగుండం: కుందనపల్లి అనుబంధ గ్రామమైన అక్బర్‌నగర్‌లో మిషన్ భగీరథ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మించి నాలుగేళ్లయినా ఇంతవరకు పైపులైన్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో భగీరథ నీరందడం లేదు. ఈ విషయమై సోమవారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్‌కుమార్ కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు.

నేడు ఉచిత నేత్ర వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్, కార్యదర్శి రాంకిషన్, కోశాధికారి సత్యనారాయణ తెలిపారు.



సుల్తానాబాద్‌రూరల్: రేగడిమద్దికుంట శివారులో సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకృతి వనం పెంచేందుకు అప్పటి ఎమ్మెల్యేతో కలిసి మొక్కలు నాటారు. సంరక్షణ లేక ప్రకృతి వనంలోని మొక్కలు ఎండిపోయాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఓసీపీ-1లో ఫిట్టర్‌కు గాయాలు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–3 పరిధిలోని ఓసీపీ–1 ప్రాజెక్టులో సోమవారం మొదటి షిఫ్టులో జరిగిన ప్రమాదంలో సుగుణాకర్ అనే ఫిట్టర్ కార్మికుడు గాయపడ్డాడు. ప్రాజెక్టు క్వారీ ఏరియాలోని వాటర్ ఫిల్లింగ్ పాయింట్ వద్ద వాటర్ లీకేజీ అవుతోంది. ఈక్రమంలో మరమ్మతు కోసం పైపులను జేసీబీతో తొలగిస్తున్న సమయంలో ఐరన్ పైపు వచ్చి ఫిట్టర్ కుడి కాలుకు తాకడంతో గాయపడ్డారు. కుడి కాలు విరగడంతో ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు.

రిటైర్డ్ కార్మికులను మరిచిన సింగరేణి

గోదావరిఖని: సింగరేణిలో పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులను యాజమాన్యం మరిచిందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ విమర్శించారు. సోమవారం స్థానిక గాంధీనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు నరేశ్, చిలుక శంకర్, ఎం.కొమురయ్య, సి.బాబు, మొండయ్య, సాంబయ్య, చంద్రయ్య, జనార్దన్, మల్లేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

మెగా ఓసీపీలో పనులు చేపట్టాలి

గోదావరిఖని: మెగా ఓసీపీలో ప్రయివేట్ ఓబీ లేకుండా పూర్తిస్థాయిలో సంస్థ యంత్రాల ద్వారానే బొగ్గు ఉత్పత్తి చేసేలా చూడాలని టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య కోరారు. ఆదివారం ఓసీపీ–1 పర్యటనకు వచ్చిన సీఅండ్‌ఎండీ బలరాంకు వినతిపత్రం అందజేశారు.



వినతిపత్రం అందిస్తున్న సాంబయ్య

అవినీతి లేని సింగరేణి కోసం కృషి చేయాలి

రామగిరి: అవినీతికి తావు లేని సింగరేణి కోసం ఉద్యోగులు కృషి చేయాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయ ఆవరణలో కార్యాలయ ఉద్యోగులతో కలిసి విజిలెన్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జీఎంలు మాట్లాడుతూ.. సంస్థకు నష్టం వాటిల్లే చర్యలను ఎవరూ ఉపేక్షించొద్దని సూచించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఎస్‌వోటూ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జీఎంలు

జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, అధికారులు రాజేంద్ర కుమార్, రాజారెడ్డి, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, కె.ఐలయ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ర్యాలీ

జూలపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధానంలో పనులు చేయాలన్న నిబంధనను ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో పద్మజకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ మాట్లాడారు. వైద్య సంపత్, అప్సర్, సత్యానందం, బద్రి లక్ష్మణ్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్డీ ఖాజా, మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆకుల నరేశ్, బొగ్గుల సదయ్య, పవన్, సారయ్య, జగన్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు సోమవారం ఎంపీడీవో రామ్మోహనాచారికి వినతిపత్రమిచ్చారు. సీపీఐ జిల్లా నాయకుడు మంద రాజేందర్, జీపీ కార్మిక సంఘం నాయకులు గట్టయ్య, లక్ష్మణ్, మధునయ్య, రామస్వామి, సంపత్, గౌసుద్దీన్, లక్ష్మి, అనసూయ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

పెద్దపల్లిరూరల్: ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లకు వినతిపత్రాలను అందించారు. పెండింగ్ బిల్లులు, డీఏలను చెల్లించాలని జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కోరారు.

ధర్మారం: పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు నూతి మల్లయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

రాజ్యపురస్కార్‌కు ఎంపిక

పెద్దపల్లిరూరల్: గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన గైడ్స్ వెన్నెల, సాత్విక, శ్రీజ, శ్రీహర్ష, అదీబా రాజ్యపురస్కార్‌కు ఎంపికయ్యారని విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.

పాడి పెంపకంపై దృష్టి సారించాలి

జూలపల్లి: అధిక ఆదాయం సమకూర్చే పశు పోషణపై రైతులు దృష్టి సారించాలని మండల పశు వైద్యాధికారి ఆజారోద్దీన్ సూచించారు. నాగులపల్లెలో కృత్రిమ గర్భధారణ, కృత్రిమ గర్భధారణతో జన్మించిన దూడల ప్రదర్శన, పశు పోషణ, గాలికుంటు వ్యాధిపై పాడి రైతులకు సూచనలు చేశారు. కరీంనగర్ పశుగణాభివృద్ధి కేంద్రం సూపర్‌వైజర్ రాఘవ మాట్లాడారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

ఎలిగేడు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్‌చార్జి ఎంఈవో నరేంద్రచారి అన్నారు. సోమవారం పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరించారు. పాఠశాల డ్రగ్స్ నిర్మూలన కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడారు.

కుల గణనపై సమావేశం

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో త్వరలో నిర్వహించనున్న కుల గణనపై సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.